ఆదర్శాల అంచున

* అజ్జరపు హనుమంతరావు *

శరదృతువు.........

సాయంత్రం అయిదు గంటలు దాటింది. ఎర్రటి వింత కాంతులీనుతున్నభానునితో ఆ భాగం పశ్చిమదిక్కు ఎర్రటిపట్టుచీర కట్టుకుని, ప్రియునిప్రథమ సమాగమంకోసం అరుణిమ దాల్చిన చెక్కిళ్ళలో తులికేనవ వధువులావుంది. కిటికీలోంచి ఆ దృశ్యమే చూస్తూ ఆఫీసులో పడ్డ శ్రమ మర్చిపోసాగాను. అప్పన్నవచ్చి,

"కారేజి తీసుకెళ్తున్నా బాబూ...." అంటూ హోటలుకెళ్ళిపోయాడు. అప్పటిదాకా పరువంలో పరవళ్లు తొక్కిన పశ్చిమపడచు ప్రియుడు వెళ్ళిపోవడంతో ముఖం అంతా చిఱుచీకట్లు పులుముకుని చిటపటలాడుతోంది.... ఉస్సురంటూ వెనక్కివాలాను.... గదిలో క్రమంగా చీకటి చిక్కబడుతోంది. లైటు వెయ్యడానిక్కూడా బద్ధకంవేసి అలాగే కూర్చుండిపోయాను.

మనస్సంతా చికాగ్గావుంది. ఈవూరికొచ్చి వారంరోజులైనా యింకా ఎవ్వరి పరిచయంకాలేదు. వచ్చిన మొదటి రెండు రోజులు రూముకోసం తిరగడంతో సరిపోయింది. ఆఫీసువాళ్ళ ధర్మమా-అని

అది శ్రమలేకుండానే దొరికింది. ఆఫీసవగానే హోటల్లో కాఫీతాగి. రూముకొచ్చి ఈజీఛెయిర్లో బయటికి చూస్తూ కూర్చోవడంతప్ప ఈ నాలుగురోజుల్లోనూ మరే పనీలేదు. ఇంటివాళ్ళ పనివాడు అప్పన్న 'కారేజీ కి కుదిరాడు. ఏదున్నరకల్లా భోజనం ముగించి తొమ్మిదిగంటలదాకా పేపరు చదవుకోడం. పడుకోవడం-అదీ నాసాయం దినచర్య. విజయవాడలోవున్నప్పుడు హాయిగా గడిచిపోయేది! ఆలిండియా రేడియో ఫ్లూట్ ఆర్టిస్టు పూర్ణబిందు నారూమ్మేటుగా వుండేవాడు. ఇద్దరం కలిపి అయిదేళ్లు ఏ చీకూ చింతా లేకుండా కాలక్షేపం చేశాం. తీరికవేళల్లో పూర్ణబిందుని ఫ్లూట్ వాయించమని వేపుకు తినేవాణ్ని! విసుగులేకుండా ఎప్పుడడుగుతే అప్పుడు వాయించేవాడు తను. ఆగానంలో మైమరచిపోయేవాణ్ని. చిన్నప్పట్నుంచి సంగీతం అంటే చెప్పలేని అభిమానం నాకు. పూర్ణబిందు సాంగత్యంలో అది మరింత బలపడింది! రూములో రోజూ సాయంత్రంవేళల్లో క్రొత్త క్రొత్త రీతులు ప్రాక్టీస్ చేసేవాడు పూర్ణబిందు. శ్రమతో అలిసి వచ్చిన నేను ఆ మృదుల మనోహర వేణుగానంలో మైమరచి. పరవశించి పోయేవాణ్ని. అతను గంటలు తరబడి మైమరచి గానం చేసేవాడు. నేను కూడా వళ్ళు మరచి వింటూ మరో లోకంలో విహరించే వాణ్ని. సాధన పూర్తయిన తరువాత 'అబ్బా ...అప్పుడే తొమ్మిదైంది! అంటూ నన్ని లోకంలోకి తీసుకువచ్చేవాడు. పూర్ణబిందు. ఇద్దరం కలసి భోజనం చేసేవాళ్ళం.

పూర్ణబిందుతో కలిసి అనేకమ్మంది పెద్ద పెద్ద విద్వాంసుల కచేరీల కెళ్ళేవాణ్ని నేను. నా సంగీత తృష్ణ చూసి. ఒకసారన్నాడు పూర్ణబిందు-

''ఏం స్వామీ! సంగీతం అంటే నీకింత యిష్టం కదా—ఏ సంగీత సరస్వతి నేనా పెళ్ళిచేసుకోకూడదా! నువ్వు ఆఫీసు నుంచి రాగానే సంగీతంతో నిన్ను మైమరపిస్తుంది. నాకు శ్రమా తగ్గుతుంది.

''అలాగే కానీ.. పిల్లని చూపి నువ్వు సర్టిఫై చేస్తే అమ్మాయిని చూడకుండానే తాళి కట్టేస్తాను . ." అన్నా.

''నిజంగానా?'' అన్నాడతను.

''ఏం? అనుమానిస్తున్నావా?" సవాల్ చేశాను.

''నేనా అమ్మాయిని సంగీతంలో ఎప్పుడో సర్టిఫై చేశాను. కాని నువ్వా అమ్మాయిని మాత్రం చేసుకోవు."

''వేళాకోళం ఆడకు బిందూ! అయినా చేసుకోనని నువ్వెలా అనుకుంటున్నావు?''

''చేసుకోవు. అంతే!"

''అమ్మాయి అందంగా ఉండదా?''

''అప్సరస...''

''వయస్సులో నాకంటే పెద్దదా?"

''నీకంటె అయిదేళ్ళు చిన్నది!''

''పోనీ ఆ అమ్మాయి నడత మంచిది కాదా?''

''ఛీ... చాలా మంచిదా అమ్మాయి''

''బాగా బీదవాళ్లా . వాళ్ళు?''

''ఏం బీద పిల్లయితే చేసు కోవా?''

''ఏమోలే! బీదపిల్లయితే చేసుకోకూడదని నా అభిప్రాయమని దురుద్దేశపడుతున్నావేమోనని . ."

''కాదు ...మధ్య తరగతి కుటుంబం వాళ్ళది ''

"మరేవింటి చెబుదూ నన్ను చంపక."

"ఆ అమ్మాయి మూగది..."

త్రుళ్ళిపడ్డాడు.

"అవును స్వామీ వయొలిన్ అద్భుతంగా వాయిస్తుందామె! అందంలో అప్సరస! కాని...పాపం మూగది! మా వూళ్లో వుంది! చేసుకుంటావా మరి!" అన్నాడు నవ్వుతూ పూర్ణబిందు.

నా తెక్కడలేని పౌరుషము వచ్చింది.

"ఈ క్షణం నడు మీ వూరికి ...నేనా అమ్మాయిని చేసుకోడానికి సిద్ధం ..." అన్నాను. లేస్తూ.

"అంతా వట్టిదే స్వామీ ...నువ్వేమంటావోనని సరదాకికల్పించి చెప్పానులే!" అంటూ తేల్చేశాడు, పూర్ణబిందు.

నా ఉత్సాహం అంతా చప్పగా చల్లారిపోయింది.

"బిందూ... నన్నెంత తక్కువగా అంచనా వేశావు! అంతటిది సంస్కారిగా కనిపించానా నేను! నాకూ ఆదర్శాలున్నాయి. అటువంటి కన్య కనిపించాలే గాని, మూగదేకాదు కురూపి అయినాసరే వివాహం చేసుకునితీరతాను! నాక్కావలసినది సంగీతం! అందులో ప్రావీణ్యం గడించిన కన్య!" అన్నా. ఆవేశంగా.

"అయాం సారీ... స్వామీ! నిన్ను నొప్పించాను! నన్ను క్షమించు ..." అన్నాడు పూర్ణబిందు నొచ్చుకుంటూ.

ఆ తరువాత వారం రోజులకే నాకు ట్రాన్స్ఫర్ ఐంది.

పూర్ణబిందు ఎలా ఉన్నాడో ...!!

"బాబూ! కారేజీ ..."అన్న అప్పన్న పిలుపుతో ఈ లోకంలో కొచ్చాను.

* * *

సుపరిచితము. నాకత్యంత ప్రియము అయిన హంసధ్వని రాగం సుతారంగా చెవులవితాకేసరికి అప్రయత్నంగా మెలకువ వచ్చింది! అలారం టైంపీస్ పావుతక్కువ ఏడు సూచిస్తోంది. ఆశ్చర్యపోతూ దిగ్గున లేచి కూర్చున్నాను. ప్రభాతసమయాన పక్షుల కిలకిలా రావాలని చీల్చుకుంటూ వస్తున్న ఆ వీణానాదం ఎక్కడినుంచి వస్తున్నదో తెలుసుకోవాలని మనస్సు ఆతృతపడసాగింది కిటికీ తలుపు తెరిచాను. తెల్లటి మంచుతో ప్రకృతి కాంత తెల్లటి శాటిన్‌చీర కట్టుకున్నట్టుంది! రాగాలావనపూర్తయి 'వాతాపిగణపతింభజే .. ' కీర్తననెత్తుకుంది వీణ. వారం పదిరోజులై సంగీతానికి కరువైన నామనస్సు మీదాగానం పూలవాన కురిపించింది. తన్మయత్వంతో వింటూ అలాగే మంచంమీద కూర్చుండిపోయాను. కిటికీలోంచి సూర్యకిరణాలు ఎర్రగా చుర్రుమనిపించాయి ... గానం ఆగి ఎంతసేపయిందో తెలియక బయటికి చూశాను తెల్లగా తెల్లవారిపోయింది...వీధి తలుపు ఎవరో తట్టడం వినిపించి. గబగబ తువ్వాలు పైమీద వేసుకుని తలుపు తీశాను. కాఫీగ్లాసుతో లోపలికొచ్చాడు, అప్పన్న. గ్లాసు టేబులు మీదుంచి చీపురుతీసుకున్నాడు.

"అప్పన్నా ." టూత్‌పేస్టు బ్రష్ మీదవేస్తూ పిలిచాను.

"ఏంబాబూ . " తుడుస్తూనే అడిగాడప్పన్న

"ఈ చుట్టు ప్రక్కలెవరేనా వీణ వాయించేవాళ్లున్నారా?"

"లేకేటిబాబూ .. ఎదురింట్లో పెద్దమ్మాయిగో దరోజా పొద్దున, సంబెం

వాయిస్తూనే ఉంటారు......" అన్నాడు అప్పన్న.

సందేహనివృత్తి అవడంతో మనస్సు తేలికపడ్డట్టయింది ..

• • •

సాయంత్రం రూము కొచ్చేసరికి అయిదున్నరయింది .. ప్రొద్దుట విన్న వీణానాదం యింకా మనస్సులో మెదులుతూనే ఉంది. సాయం సమయాల్లోకూడా ఆవిడ వాయిస్తుందని అప్పన్న చెప్పాడు. వాయిస్తుందేమోనని వీణానాదం కోసం చాలాసేపు ఎదురుచూశాను. కాని అలాంటి ఛాయలేవి కనుపించలేదు. రూములో కొంతసేపు అటు యిటు పచారు చేశాను. మనస్సులో ఒక ఆలోచన చటుక్కున మెదిలింది. వెంటనే లుంగిమీదే లిపిను. శాలువ వేసుకుని ఎదురింటికి బయలుదేరాను. గేటు దాకా వెళ్ళి, తలుపు పైనుంచి చూశాను. డాబా ముందు వసారాలో ఈజీ ఛెయిర్లో కూర్చుని ఒకాయన పేపరు చదువుకుంటున్నాడు. వయస్సు ఏభయి-అరవై మధ్యలో ఉండవచ్చు. మొహం కనుపించటంలేదు. నెమ్మదిగా తలుపు తెరచుకుని లోపలి కెళ్లాను.

"నమస్కారం అండీ " అన్నా.

పేపరు ప్రక్కకు తొలగించి, పైకి లేస్తూ....

"నమస్కారం .. రండి!!" అంటూ కాయాన్ని ముందుకు కదిలించి, ప్రక్కనే ఉన్న కుర్చీలో కూర్చోమన్నట్టు చెయ్యి చూపించా రాయన.

కూర్చున్నాను.

"మీ ఇంటి ఎదురుగా ఉన్న డాబాలో అద్దె కుంటున్నాను! నా పేరు స్వామి!" నన్ను నేను పరిచయం చేసుకున్నాను.

ఆయన ప్రశాంతంగా చిరునవ్వు నవ్వారు.

"అవును! రోజూ మిమ్మల్ని చూస్తూనే ఉన్నా! ఏ డిపార్టుమెంటులో పని చేస్తున్నారు!"

పేపరు మడిచి ప్రక్కనే పెడుతూ సర్వసాధారణంగా అడిగా రాయన.

చెప్పాను.

ఆ తరువాత మా యిద్దరి మధ్య మామూలుగా ఇద్దరు కొత్త పరిచయస్థుల మధ్య జరిగే సంభాషణే జరిగింది. మాటల్లో ఆయన పేరు భైరవమూర్తిగారని తెలిసింది.

"అయితే మీకు సంగీతం అంటే



చాలా ఆసక్తి అన్నమాట..." అన్నారు భైరవమూర్తిగారు నవ్వుతూ.

"అవునండి! ప్రఖ్యాత రేడియో ఆర్టిస్టు పూర్ణబిందు నా రూమ్మేటు! అతన్ని వదలివచ్చిన దగ్గర్నుంచిపిచ్చెక్కి-నట్టుగా ఉందినాకు ..." అన్నా.

"ఆ తృష్ణ అల్లాంటిది లెండి...." అని. కాసేపాగి-మళ్లా అన్నారాయన"....అయితే పూర్ణబిందుగారు మీరూమ్మేట న్నమాట! అతనంటే మా కెంతోగౌరవం!! మావీణసంగతి సరే సరి!! ఎంత రాత్రయినా సరే రేడియోలో ఆయన ప్రోగ్రాం మాత్రం విడిచిపెట్టదది."

"వీణంటే ...??" ఆసక్తి ఏమాత్రం పైకికనిపించనీయలేదు. నేను.

"మాపెద్దమ్మాయి లెండి ..."అని. "అమ్మా వీణా...." అంటూ గట్టిగా పిలిచారాయన. నాకళ్లు ఆతృతగా ద్వారం వేపు మళ్ళాయి...కర్టెనుమీద చెప్పలేని కోపం వచ్చిందప్పుడు. నాకు ప్రొద్దుట తనగానమాధురిలో ముంచెత్తిన ఆమె మూర్తి ఎలా ఉంటుందో చూడాలన్న ఆర్తితో మనస్సు తహతహలాడింది. అంతలోనే రెండు తెల్లటి పాదాలు కర్టెను ప్రక్కకి అలవోకగా తొలగింది బాగుండదేమోనని చూపు మళ్ళీ భైరవమూర్తి గారి వేపు మళ్ళించాను.

తండ్రి ప్రక్కగా వచ్చి నిలుచుందామె ...

"చూడుతల్లీ! ఈయన స్వామిగారని ఎదరింట్లోదిగారు. ఇక్కడకు రాకపూర్వం విజయవాడలో ఉండేవారట! రేడియో ఆర్టిస్టు పూర్ణబిందు ఈయనకి రూమ్మేటుట ."

అన్నారు భైరవమూర్తిగారు. నన్ను పరిచయం చేస్తూ.

సన్నగా, తెల్లగా సన్నజాజి మొగ్గలా ఉందామె! తలంటిపోసుకున్న నల్లటి

కురులు విశాలమైన వక్షఃస్థలభాగం మీద గత్తరగా అల్లరి చేస్తుంటే. వాటితో వృథా ప్రయాసచేస్తున్నాయామె సన్నటి, తెల్లటి వ్రేళ్లు!! తంత్రి చెప్పిన మాటల కామె చిరునవ్వు నవ్వి, సోగ కన్నులతో ఓరగా నావేపు చూసింది. ఆ చూపుకి నా మనస్సు ఝల్లుమంది!! ఏదో సూటిగా వచ్చి నా మనస్సులో మెత్తగా నాటుకున్నట్టయింది.

"నమస్కారం అండీ...." అన్నా. నేనే ముందుగా....

ప్రతి నమస్కారం చేసిందామె! అప్పుడామె గాజులు గల గల లాడాయి. ఆ శబ్దం ఎంతో హాయిగా ఉంది నా చెవులకి.

"మీరు వీణ చాలా బాగా వాయిస్తారు! ఎవరి దగ్గర నేర్చుకున్నారు?" అన్నా.

అంతే!!

ముగ్ధమోహనమైన ఆమె రూపం ఏదో కలవరపాటుతో కలతబారింది. తనూలత విలువెల్లా కంపించింది. కంపిస్తున్న పెదవులను అదుపులోకి తీసుకుంటూ దాదాపు పరిగెడుతున్నట్టు లోపలికి వెళ్లిపోయింది.

మ్రాన్పడిపోయాను.

నే నడిగినదాంట్లో తప్పేముంది? గురువుగా రెవరని అడగటం తప్పా!!

అయోమయంగా భైరవమూర్తిగారి వేపు చూశాను. ఆయన ముఖం నల్లగా మాడిపోయి ఉంది!!

వాళ్ళ ప్రవర్తన నా కర్థం కాలేదు.

గంభీరమైన మౌనముద్ర వహించారాయన. ముళ్ళమీ దున్నట్టుంది నాకు....

"వస్తానండీ.... నమస్కారం...."

అని బయటికి వచ్చేశాను. రోడ్డంతా చీకటిగా ఉంది. గబగబా రోడ్డు దాటి రూముకొచ్చి పడ్డాను.

మనస్సుకూడా బయటి ప్రకృతిలాగే చీకటిగా తయారైంది. అప్పన్న వచ్చి దీపంవేసి. 'కారేజి' పెట్టి వెళ్ళిపోయాడు.

... ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. నేను వేసిన ప్రశ్న కెందుకామె వదనం అల్లా వాడిపోయింది? ఎందుకలా సమాధానం యివ్వకుండా వెళ్ళిపోయింది? ముసలాయన ఎందుకలా మౌనముద్ర వహించారు? అన్న ప్రశ్నలే సమాధానంకోసం మనస్సు తికమక పడి ఆఖరి కెప్పుడో నిద్రలో కొరిగింది.

ప్రొద్దునే మళ్ళీ హంసధ్వనిరాగంతో మెలకువ వచ్చింది. రాత్రంతా నిద్ర లేకపోవటంవల్ల కళ్ళు మండుతున్నాయి.... తల నొప్పిగా ఉంది. మళ్ళీ నిన్నటి సంఘటన మనస్సులో కలుక్కుమంది! చెవులు సంగీతం వినడానికి సత్యాగ్రహం చేశాయి. ఆఫీసుకి వెళ్ళబుద్ధి పుట్టలేదు. సెలవు రాసి అప్పన్నచేత ఆఫీసుకి పంపించేశాను. కళ్ళు మూసినా, తెరిచినా వీణ ముగ్ధమోహన రూపం సాక్షాత్కరిస్తోంది!

వారం రోజులు గడిచాయి ..

ఆలోచించాలోచించి చివరికొక నిర్ణయాని కొచ్చాను. పూర్ణబిందు వర్జెంటుగా బయలుదేరి రమ్మని టెలిగ్రాం యిచ్చాను.

మర్నాడు సాయంత్రానికి పూర్ణబిందు వచ్చాడు.

"ఏం గురూ! ఏం జరిగింది? అర్జెంటుగా రమ్మన్నావు....!!" అన్నాడు. వస్తూనే.

జరిగినదంతా చెప్పాను పూర్ణబిం

మతో

“పీణలేందే నేను బ్రతకలేను బ్రదర్! ఈ నిర్ణయం క్షణికమైనం దనుకుంటున్నా వేమో—వారం రోజులు ఆలోచించి మరీ ఈ నిర్ణయాని కొచ్చాను పీణ నాది కాకపోతే పిచ్చివాణ్ని యిపోతానేమో! ఆమె నా కోసమే పుట్టింది బిందూ! ” అని కానేసాగి—

“నువ్వంటే వాళ్ళకి విపరీతమైన అభి మానం గౌరవమూను తాతా-నా అన్న య్యనరూ లేరు! నువ్వే వెళ్ళి యీ విష యము తెలిపి పెళ్ళికి వాళ్ళ నొప్పించాలి” అన్నాను ఆవేశంగా

అన్నీ విని నిట్టూర్చాడు పూర్ణబిందు

“నువ్వే వెళ్ళ కదనలేకపోయావా ”

అన్నాడు కానేసాగి

“అదైర్యం నాకు లేకనే బిన్ను రమ్మ న్నది రేపొద్దున్నే నువ్వువెళ్ళి విష యం సానుకూలంచేసుకు రావాలి ” అన్నా

అలాగేనన్నాడు పూర్ణబిందు

మర్నాడు ప్రొద్దున్నే హంసధ్వని రాగం మమ్మల్నిద్దర్నీ మేల్కొలిపింది

“అ దృ ష్ట వం తు డి వి స్వామి మహాసన్నిధన్ను అమ్మాయి నిజంగా సంగీత సరస్వతే! ”

అన్నాడు తృప్తిపూర్తిగా విన్న తరు వాత పూర్ణబిందు

గర్వంగా తృప్తిగా నవ్వాను. స్నా నం ముగించి ఎదురింటికి వెళ్ళాడు. పూర్ణబిందు నిముషాలు లెక్కపెడుతూ కూర్చున్నాను

గంట గడిచింది

పూర్ణబిందురాలేదు! మనస్సు పరి పరి విధాల పరుగెత్తసాగింది పూర్ణ బిందు అసలుసంగతి యింకా చెప్పలేదా?

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట సంభోగ కాలమంతు అకస్మాత్తుగా స్ఖలించి అసం తృప్తి చెందుట శుక్ల నష్టము, నపుంసకత్వము. (ఒక డోసుతో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్యస్తంభన కల్గి పోయినిచ్చును. స్త్రీలకోరు ప్రతి పురుషుడు వాడతగినది వస్తువు) ఉబ్బసము (దమ్ము) బోదకాళ్ళు మచ్చ బొల్లి చర్మవ్యాధులు కడుపునొప్పి చెవుడు వీటన్నిటికి గ్యారంటీ చికిత్స చేయబడును

శ్రీ బాలాజీ వైద్యశాల, డా: పి కుమారస్వామిదేవర

ట్రావెలర్సు బంగళారోడ్, తెనాలి (ఏ పి)

భైరవమూర్తిగారు ఒప్పుకుంటారా? ముక్కు ముఖం తెలియని వాడికి పిల్లనివ్వడం ఎలా? అని నిరాకరిస్తారేమో! ఒకవేళ ఆయనొప్పుకున్నా - వీణ్ణి యిష్టపడుతుందా? యిత్యాది ప్రశ్నలు కందిరీగల్లా మనసుని కలవరపరచాయి......

ఎదురు చూసిన క్షణం ఎదుట దూకింది. పూర్ణబిందు లోపలికొచ్చారు .. అతని ముఖం పరీక్షగా చూశాను. అతని ముఖంలో ఎక్కడా ఉత్సాహంలేదు! "ఏం బిందూ...ఏంజరిగింది? ఏమన్నారువాళ్ళు? అంగీకరించారా? వీణకి నేనంటే యిష్టమేనా? .. " గుబగుబలాడే మనస్సుతో గబగబా అడిగా...

"అంగీకరించే వంతు నీదే స్వామీ!"

అతని గొంతులోని నిరాశ నన్ను ఆశ్చర్యపరిచింది. నా అంగీకారమే తుది నిర్ణయమైనప్పుడు ఇతనెందుకిలా వున్నాడు!!?

"నేనెప్పుడో ఆమెను చేసుకోవాలని నిర్ణయించుకున్నాను కదా ..."

"ఎప్పుడో కాదు. యిప్పుడంగీకరించాలి! ఆ అమ్మాయి భవిష్యత్తు నీ చేతుల్లో ఉంది స్వామీ. నిర్లిప్తంగా ఉన్న వీణ మనస్సుని నువ్వే కృతి చెయ్యాలి."

"పువ్వుల్లో పెట్టి పూజించుకుంటాను! మనసారా ఆరాధిస్తాను... నాక్కావలసిందల్లా వీణ ."

"రైటే!! కాని నువ్వా అమ్మాయిని గురించి పూర్తిగా ఆరా తియ్యలేదనుకుంటున్నాను స్వామీ...."

"తెలుసుకోడానికేముంది? వాళ్ళది సాంప్రదాయమైన కుటుంబం! మా కులం, వాళ్ళ కులం కూడా ఒకటే! సంగీతంలో సరస్వతి! అందంలో అప్సరస! చాలు.... యింకేం ఆరా తియ్యనక్కరలేదు ... బిందూ! వాళ్ళంగీకరిస్తే నేను సిద్ధం."

"కానీ...." పూర్ణబిందు కంఠం వణికింది.

"కాని ...?" భయం భయంగా అడిగాను పూర్ణబిందు ప్రవర్తన నన్ను పూర్తిగా కలవరపరచింది. ఏం వినవలసి వస్తుందోనని మనస్సు తత్తరపడసాగింది.

"వీణ మూగపిల్ల.. .స్వామీ ."

పూర్ణబిందు కంఠం జీరపోయింది. నెత్తిమీద పెద్ద ఇనపగుండు పడ్డట్టయింది. కాళ్ళక్రింద భూమి భళభళమని విడిపోయినట్టయింది! గొంతుదాకా వచ్చిన ఏడుపు పైకిరాక డెక్కవట్టింది...

"ఏంస్వామీ! నీకంగీకారమేనా? ఒకసారి నేనేదో వేళాకోళానికంటే నువ్వే అన్నావు జ్ఞాపకంవుందా! మూగపిల్లనైనా చేసుకుంటానని..."

అతన్ని పూర్తిగా చెప్పనివ్వలేదు

"నాకు కొంత వ్యవధికావాలి బిందూ! ఇప్పుడప్పుడే నేనేమీ చెప్పలేను......"

తలపట్టుకుని అలాగే మంచంమీద వాలిపోయాను...ఆ మధ్యాహ్నం పూర్ణబిందు వెళ్ళిపోయాడు.

• • •

మర్నాటినుంచి రూము బయటికి రావడం మానేశాను. బయటికొస్తే భైరవమూర్తిగారి కళ్ళపడాలి నేనే పెళ్ళి విషయం కబురంపాను. తీరా ఆయన పిల్చి, నా నిర్ణయం అడిగితే?? ...అన్న భయంతో బితుకు బితుకులాడిపోయాను. వారంరోజుల తరువాత పూర్ణబిందు పేర ఒక క్షమాపణ పుత్తరం రాశాను. అదే

అతనికి నేను రాసిన ఆఖరి ఉత్తరం॥

• • •

రిక్వెస్టు ట్రాన్స్‌ఫర్ మీద రాజమండ్రి వచ్చి అప్పుడే ఏడాది దాటింది। ఈ ఏడాది లోనూ నాలో చాలా మార్పులొచ్చాయి। చాలా మారిపోయాను యిదివరకట్లా కాదు. యిప్పుడు రోజులో ఎక్కువసేపు మాట్లాడవేం పని॥ సంగీతం తోటి కల్పించుకుని వాళ్లాదనేవరకూ మాట్లాడటం నేర్చుకున్నాను. కొత్తకొత్త స్నేహితుల్ని సంపాదించాను. నాకింది వుద్యోగుల్ని చుట్టూ కూర్చోబెట్టుకుని ఉపన్యాసాలిచ్చి "శెభాష్। స్వామిగారన్నది నిజం। అబ్బ .. ఎంత విస్పష్టంగా చెప్తారండీ." అనిపించుకుంటున్నాను. వాళ్ళలా అన్నప్పుడు ..."అవునండీ। మనిషికి ఆదర్శాలుండొచ్చు। అవి పాటించాలనెక్కడుంది। నపోజ్. ఒకడికి సంగీతం అంటే మహాయిష్టం। అలాగని సంగుర్ని మెప్పించడానికి సంగీతం రావొచ్చిన ఒక అవిటి పిల్లని చేసుకున్నాడనుకోండి॥ ...ఆహా॥ ఏమి త్యాగం। ఎంతటి ఆదర్శనంతుడు అంటూ లోకం వాణ్ని నెత్తిమీద పెట్టుకుంటుంది। అయితే తర్వాత వాడు ఆ అవిటి పెళ్ళాంతో పడే బాధ లోకానికి అక్కర్లేదు। అంత రాంతరాల్లో వాడనుభవించే యాతన ఎవ్వరికీ పట్టదు. కాని అందరి దృష్టిలోనూ వాడు ఆదర్శ ప్రాయుడే॥... ఎందుకొచ్చిన ఆదర్శం అది। అలాంటి ఆదర్శాలు పాటించి ఆత్మ వంచన చేసుకునేకంటే వాటిని విస్మరించడంలోనే వుంది గొప్పతనం। ఏమంటారు॥ "

యిలా సాగేవి నా ఉపన్యాసాలు।

"అంతేనండి॥ . నిజమే మరి॥॥..

అనేవాళ్ళు చాలామంది .

అంతే॥ అదే నాకు తృప్తి॥ సంతోషం॥

అయితే ఏది ఆత్మవంచన॥। వాళ్ళకి తెలీదుగా॥ నా అంతరాత్మకి మాత్రం తెలుసు॥ కాని దాన్నెప్పుడో జోకొట్టేశాను. అందుకే సంగీతం అంటే అస్సలు నా కిప్పుడిష్టం లేదు॥ అందులోనూ హంసధ్వని అంటే మంట॥॥ ఎక్కడైనా వీణ వినిపిస్తే. నా పొట్టలోని పేగుల్నే ఎవరో మీటుతున్నట్టు అనిపించి. దూరంగా వెళ్ళిపోవడం నేర్చుకున్నాను.

ఆ రోజు ..

లంచ్ ఇంటర్వెల్లో పేపరు చూస్తున్నాను. రెండవపేజీలో నూతన వధూవరులకు మా శుభాకాంక్షలు." అన్న హెడ్డింగ్। క్రింద ఫోటోలు వరుడు ప్రఖ్యాత ఫ్లూట్ ఆర్టిస్ట్ చి॥ పూర్ణచందు॥ వధువు చి॥ సౌ॥ వీణాదేవి ॥॥

పేపరు అప్రయత్నంగా చెయ్యిజారింది। ఆ విషయం గురించి ఏమాలోచించడానికి నేను అనర్హుణ్ని॥ అందుకే ఆ ప్రయత్నం విరమించుకున్నాను. *

ప్రొద్దుటలేచిన దగ్గరనుంచీ, సన్నాయి సాధన చేస్తున్న రాఘవుల్ని చూసి చీదరించుకొంటున్నది భార్యామణి ఏదో సణుక్కొంటూ. ఇహ విసుగెత్తి. రాఘవులు వాద్యం ఆపి. ఏమిటే. నీ సన్నాయి నొక్కులూ నువ్వూనూ అపుతావా. ఆపవా" అని గర్జించేసు.